# యోగశిల్పాలు

తిరుమలశ్రీ

ఉషః కన్య ... దిగంతాలలో ...గ్గుతున్నాయి.

బంగారు వలపు ... బాలభానుని ... జాగృతం చేస్తున్నాయి.

రేయంతా నిశాకాంత ఒళ్లో వెచ్చగా నిద్ర పోయిన హనుమయ్యకోన సూర్య కిరణాల తాకిడికి మెల్లా ంచి బద కంగ వొడలు విరుచుకుంటోంది.



బస్సులోంచి ప్రకృతి అందాలను తిలకిస్తున్న నాకు దూరంగా కోన చివర కొండ మీద ఆలయ గోపురం మెరుస్తూ కనిపించింది.

కోనేటి వద్ద బస్సు ఆగింది.

అందరితో పాటు నేనూ బస్సు దిగాను.

కొండ మీద భూమ్యాకాశాలను కలుపుతున్నట్లు ఆలయం!

ఆంధ్రదేశంలో ఓ మూల వున్న హనుమయ్యకోన కుగ్రామమైనా ఆ కోనలో వున్న హనుమంతుడు బాగా మహిమ గలవాడని ప్రసిద్ధి! అంద కే అక్కడికి ఎక్కడెక్కడి నుంచో ఆయన దర్శనార్థం వస్తుంటారంతా.

చుట్టూ రమ్యమైన పచ్చని వాతావరణం మనసులను రంజింపజేస్తోంది.

కాళ్లు కడుగుకొనేందుకు కోనేటిలో దిగుతున్నా రంతా. నేను వెళ్లాను.

ఉదయభానుని ఆగమనంతో ఉప్పొంగే హృదయాలతో వొళ్లు విరుచుకుంటూ స్వాగతం పలుకుతున్నాయి కోనేటిలోని కలువబాలలు.

నీటిలోకి దిగి తేటగా వున్న చల్లటి జలాలను దోసిళ్లతో తీసి ముఖం పైన చల్లుకున్నాను. హాయిగా అనిపించింది. పాద ప్రక్షాళన గావించి కొండ మీదకు దారి తీశాను.

ఆలయం ముంగిట నిలచి సమున్నత ఆలయ శిఖరం వంక దీక్షగా చూశాను.

ఎన్నాళ్ల నుంచో ఆ పుణ్యక్షేత్రాన్ని దర్శించాలన్న నా వాంఛ ఆనాడు ఈడేరినందుకు నా హృదయం ఆనందంతో వుప్పొంగుతోంది. సుప్రసన్నుడు, సకల మహిమాన్వితుడూ అయిన చతుర్భుజ హనుమాన్ విశ్వమోహనరూపం సందర్శించే భాగ్యం అబ్బినందుకు నాకు సంతోషంగా వుంది.

శిఖరం మీది రమణీయ శిల్పాలు ఉదయభానుని బంగారు కిరణాలలో జలకాలాడుతున్నాయి.

ఆలయ ప్రాంగణంలో అమ్ముతున్న పూలూ పళ్లూ టెంకాయ కొని ఆలయంలో ప్రవేశించాను.

ఆలయం చిన్నదైనా చక్కగా వుంది. పులుల వంటి శిల్పకారుల వులుల మెరుపులు ఆ ఆలయం మీద స్పష్టంగా గోచరిస్తున్నాయి.

ఒక్కో చిత్రం ఒక్కో కళాఖండం!

ఒక్కో భంగిమ ఒక్కో అపురూప అనుభవం!

ఒక్కో వొంపు ఒక్కో దివ్యమైన సొంపు!

వందల ఏళ్ల క్రితపు నిర్మాణ మట అది! చెక్కుచెదరని శిల్పకళా వైబవంతో వాస్తు శిల్పంతో నాటి వాస్తుకారుల శిల్పాచార్యుల దీక్షకు బావనా పటిమకు చాతుర్యానికీ ప్రతీకలా పత్యక్ష సాక్షిలా మహోన్నతంగా నిలచి వుంది ఆ ఆలయం

దాని నిర్మాణ సారది స్థపతి ఎవరోగాని ఆ అజ్ఞాత వ్యక్తికి మదిలో నే జోహార్లు అర్పించకుండా వుండలేక పోయాను

ఒక్కో చిత్రాన్నే పరిశీలించుతూ శిల్ప కళా నైపుణ్యానికిపరవశించుతూ మందిరాంతర్భాగంలో ప్రవేశించాను

గుడి గంటలు జేగంటలలా మ్రోగుతున్నాయి

జై వీర హనుమాన్! అంటూ బక్తులు చేసే దివ్య నామ స్మరణాలుఆ వాతావరణంలో బక్తి వాయువులను వెదజల్లుతున్నాయి

ఎదురుగా

హనుమంతుని నిలువెత్తు విగ్రహం

నిజానికి దానిని విగ్రహం అనే కంటే శిల్పం అనాలి

ఆరడుగుల నల్లరాతి శిల్పమది

అయితే

పురాణాలలో పేర్కొన్న హనుమంతుడు ద్విబుజుడు

కాని ఈ హనుమంతుడు మాత్రం చతుర్భుజుడు!

ఒక చేతిలో గద

రెండవ చేతిలో ఖడ్గం

మూడవ చేతిలో గంఢ్ర గొడ్డలి

నాలుగవ చేతిలో బళ్లెం

చతుర్‌హస్తాలలోనూ చతురాయుదాలు!

నాలుగు రకాల ఆయుదాలు!!

అది చాలదన్నట్లు ఆ హస్తాలలోని ఆయుదాలన్నీ అపసవ్యంగా వున్నాయి!!

అదేమి వింతో !?

పురాణాలకు అతీతమయిన వింత!

ప్రపంచంలో నే ఎరుగని వింత!!

అపూర్వ బావగీతం అపురూప శిల్పకళా నైపుణ్యం మిళాయించి ఏ వుత్తమకళాకారుడో మలచిన ఆ అద్వితీయ శిల్పఖండం

అనుభవజ్ఞుడైన ఉన్నత శిల్పి వుహా వీచికలా ప్రాణం పోసుకున్న ఉలి అద్భుత నర్తనలా నిలచివున్న ఆ సజీవ శిల్పం

రాముని బంటు మేరు పర్వతంలా జీవం పోసుకుని కట్టెదుట నిలుచున్నట్లు అనిపించింది నాకు

కాని

ఏదో మూల తీలగా అసంతృప్తి నాలో!

అంతటి అపూర్వ కళాఖండంలో ఆ అపసవ్యత ఏమిటి మృదు మదుర వేణునాదంలో అపశ్రుతులా!' అన్న బావం నా మదిలో కలుక్కుమంది

స్వామికి బక్తితో మ్రొక్కుబడులు చెల్లించి సాష్టాంగపడి మ్రొక్కి ప్రసాదం తీసుకుని మెల్లగా బయటకు వచ్చాను

ఏదో అసంతృప్తి నాలో ఇంకా మెదులుతూనే వుంది తేలుకొండిలా గుండెలో గ్రుచ్చుతూనే వుంది

సందేహ నివృత్తి అయితే తప్ప నా అడుగులు ముందుకు పడవనిపించింది పూజారిని అడుగుదామంటే బక్తులతో తీరికలేని అయనకు నా సందేహాలు తీర్చే వోపికఎక్కడిది?!

ఎవరిని అడగాలా అని ఆలోచిస్తుంటే ఆలయ ప్రాంగణంలో ఓ చిన్న గుంపు కనిపించింది

ఎవరో మరో పూజారి కాబోలు బక్తులకు స్థల పురాణాన్ని వివరిస్తున్నాడు

గబ గబా అక్కడికి నడిచాను నా సందేహాన్ని అతని ముందు వుంచాను!

ఈ దిగువ వివరణ ఇచ్చాడు అతను

పూర్వం రావణాది దానవ సంహారానంతరం హనుమంతుడు ఇదే కోనలో తపస్సు చేసుకోసాగాడు ఒక రోజున గందర్వ కన్య ఒకతె ఇటు వెళుతూ సుందరాకారుడైనహనుమంతుని గాంచి మోహించింది ఆజన్మ బ్రహ్మచారి అయిన అంజనా సుతుడు అది వీలు కాదన్నాడు వలచి వచ్చిన తనను చులకన చేసాడన్న ఆగ్రహంతో ఆ కందర్వ కాంత హనుమంతుని దూషించి అతని పైన దుష్ట శక్తులను ప్రయోగించింది దాంతో హనుమంతుడికి విపరీతమయిన కోపం వచ్చింది ఫలితంగా విశ్వరూపం దాల్చాడు నలు ప్రక్కల నుంచీ వొక్కుమ్మడిగా ముట్టడి చేస్తున్న ఆ శక్తులను ఎదుర్కొనే నిమిత్తం రామనామ స్మరణ కావించి మరో రెండు చేతులు ఎరువు తెచ్చుకున్నాడు తన స్వంత ఆయుధమైన గదకు తోడు ఖడము గండ్ర గొడ్డలి బళ్లెము కేల బూని శత్రు దాడిని ఎదుర్కొన్నాడు అతని ధాటికి తట్టుకోజాలని ఆ శక్తులు అశక్తులై నశించాయి ఆ గందర్వ కాంత ప్రాణబీతితో పారిపోయింది వీరావేశం పట్టలేక వూగిపోతున్న కొడుకును చూసి బయపడిన అంజనాదేవి ఆ వుధృతాన్ని తగ్గించేందుకు తన తపోబలంతో అతని చేతిలోని ఆయుదాలను అపసవ్యం చేసింది అంతటితో ఆవేశం తగ్గి శాంతించాడు వాయుపుత్రుడు అందుకే అదే రూపంలో ఇక్కడ వెలిశాడు ఆ వీర హనుమాన్!ప్రపంచంలో ఎక్కడా కనిపించని అపూర్వ రూపం ఇది! అందుకే స్వామి వారి పేరు మీద హనుమయ్యకోనగా వాసికెక్కిన ఈ ప్రదేశానికి ఇంతటి క్షేత్ర ప్రసిద్ధి! దక్షిణాది పవిత్ర పుణ్య క్షేత్రాలలో ఇదొకటిగా మిగిలపోయింది

పూజారి పలుకులు పూర్తి కాకుండానే ఎక్కడి నుంచో హఠాత్తుగా హ హ్హా హ్హా హ్హా అంటూ ఓ వెర్రి నవ్వు ఆ ఆలయ ప్రాంగణంలో

## జాకీ "లక్"



గత సంవత్సరం హిట్ సినిమాలే కరువై పోయిన జాకీష్రాఫ్ కు ఈ సంవత్సరం ఆరంబమే మూడు పువ్వులు-ఆరు కాయలు గా వుందట

ఆలీ మోరానీ నిర్మించిన వర్ది చిత్రంతో జాకీ సుడి తిరిగింది ఈ చిత్రం మంచిహిట్ అయి నిర్మాతకు సొమ్ములు బాగా వచ్చాయట ఆ తర్వాత వచ్చిన చిత్రాలు కూడా కనకవర్షం కురిపించాయి

కె శశిలాల్ నాయర్ అంగార్ అనే చిత్రాన్ని నిర్మిస్తున్నాడట అందులో జాకీనే హీరో కాని సలీమ్‌కు బదులుగా ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే డైలాగులు కాదర్ ఖాన్ వ్రాస్తున్నాడు హీరోయిన్ మాదురి దీక్షిత్ (తేజాబ్ ఫేమ్) మరి ఈ చిత్రం కూడా నిర్మాతకు సొమ్ములు తెచ్చిపెట్ట గలదనే బావిస్తున్నారట!

# న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

ఢిల్లీలో లాలా బన్సీధర్ వ్యాపారం చేస్తున్నాడు. అతనిది హిందూ అవిభక్త కుటుంబం. అతని తండ్రి మురళీధర్ 1949లో విమానప్రమాదంలో మరణించాడు. ఇన్సూరెన్సు వాళ్ళు బన్సీధర్‌కు 2,49,874 రూపాయలు చెల్లించారు. ఈ మొత్తాన్ని బన్సీధర్ తన వ్యక్తిగత ఖాతాకు జమచేశాడు. బన్సీధర్‌కు 1953లో వివాహం అయినది. బన్సీధర్‌కు 1956లో కుమారుడు జన్మించాడు. తనకు కుమారుడు జన్మించి అవిభక్త కుటుంబం ఏర్పడినప్పటికి 1959-60 వరకు బన్సీధర్ ఇన్సూరెన్స్ మొత్తాన్ని తన వ్యక్తిగత ఖాతాలోనే వుంచాడు. 1960-61లో ఈ మొత్తాన్ని హిందూ అవిభక్త కుటుంబానికి చెందుతుందని దానిపై ఆదాయం పన్నును ఇన్‌కమ్‌టాక్స్ అధికారి మదింపు చేశాడు. బన్సీధర్ అప్పీలు పెట్టుకున్నాడు. అప్పిలెట్ డు. హైకోర్టుకు సలహా ఇవ్వడానికి అధికారం వున్నదిగాని స్టే ఇవ్వడానికి అధికారం లేదని ఆదాయపుపన్ను శాఖ కౌంటర్ ఎఫిడవిట్ పెట్టుకున్నారు. ఈ వాదనను ఢిల్లీ హైకోర్టు అంగీకరించలేదు. ఢిల్లీ హైకోర్టు స్టే మంజూరు చేశారు. అదే విధంగా మరొక కేసులో పాట్నా హైకోర్టుకూడా స్టే మంజూరు చేశారు. ఈ తీర్పులమీద రెవిన్యూ శాఖ సుప్రీంకోర్టుకు అప్పీలు పెట్టుకున్నారు. సుప్రీంకోర్టు తీర్పులో ఆదాయపుపన్ను చట్టం (1961)-లోని 256 సెక్షన్‌క్రింద హైకోర్టు సలహా యిచ్చినప్పుడు సివిల్ ప్రొసీజర్ కోడ్‌క్రింద అధికారం వినియోగించకూడదని అన్నారు. 256క్రింద హైకోర్టు సలహా యివ్వవచ్చును. హైకోర్టుకు ఈ సెక్షన్ క్రింద ఒరిజినల్ గాని, అప్పీలుగాని, రివిజనల్ అధికారాలు-

## ఇన్‌కమ్‌టాక్స్ కేసులో హైకోర్టు స్టే ఇవ్వరాదు

అసిస్టెంట్ కమీషనర్ ఈ మొత్తం బన్సీధర్ వ్యక్తిగత ఆదాయమని చెప్తూ ఆదాయపు పన్ను అధికారియొక్క ఎసెస్‌మెంట్ కొట్టివేశాడు. దీనిమీద ఇన్‌కమ్‌టాక్స్ వారు అప్పిలెట్ ట్రిబ్యూనల్‌కు అప్పీలు పెట్టుకున్నారు. ఇన్సూరెన్స్ మొత్తం అవిభక్త కుటుంబమునకు చెందుతుందని ట్రిబ్యూనల్ వుత్తర్వు ఇచ్చింది. అయితే బన్సీధర్ పెట్టుకున్న పిటీషన్‌మీద ట్రిబ్యూనల్ బన్సీధర్ కేసును హైకోర్టుకు నివేదించారు. ఆదాయపుపన్ను చట్టం(1961)లోని 256 సెక్షన్‌క్రింద ఇన్సూరెన్స్ మొత్తం హిందూ అవిభక్త కుటుంబమునకు చెందుతుందా లేదా అన్న ప్రశ్నమీద ట్రిబ్యూనల్ హైకోర్టుయొక్క అభిప్రాయము కోరింది. బన్సీధర్ సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని 151 సెక్షన్ క్రింద హైకోర్టులో ఇంజక్షన్ పిటిషన్ పెట్టుకున్నా- గాని లేవు. కనుక పన్నులు కట్టకుండా స్టే ఇచ్చు అధికారము లేదు. హైకోర్టుకు న్యాయపరమైన సలహా ఇవ్వడానికి అధికారము ఉన్నదిగాని పన్నులు వసూలు గురించి గాని, వాటిపై స్టే ఇవ్వడానికి గాని హైకోర్టుకు అధికారం లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పారు. అప్పీలుమీద తీర్పు ఇచ్చినప్పుడు మాత్రం స్టే ఇవ్వవచ్చును. సలహా ఇచ్చునప్పుడు స్టే ఇవ్వడానికి అధికారం లేదు. కనుక సివిల్ ప్రొసీజర్‌కోడ్‌లోని 151 సెక్షన్ క్రింద హైకోర్టు ఆదాయపు పన్ను వసూలుపై స్టే ఇవ్వడం తప్పు అంటూ సుప్రీంకోర్టు 1985లో తీర్పు చెప్పారు. ఆదాయపు పన్నుల కమీషనర్ పెట్టుకున్న అప్పీలు అనుమతించారు. ఇంతవరకూ ఆమోదిస్తూ వచ్చిన (ఆంధ్రప్రదేశ్ హైకోర్టు) పోలిసెట్టి నారాయణరావు కేసు సుప్రీంకోర్టు ఓవర్‌రూల్డు అన్నారు. ●

---

ప్రతిధ్వనించింది!

ఆ నవ్వుకు వులిక్కిపడ్డాను నేను.

చుట్టూ చూసాను.

ఎవరూ కనిపించలేదు.

ఉండబట్టలేక, "ఎవరా నవ్వింది?" అన్నాను సగం స్వగతంగా.

"ఎవరో పిచ్చోడు! ఈ ప్రాంతంలోనే తిరుగుతూ వుంటాడు. ఎక్కణ్ణుంచి వచ్చాడో, ఎలా వచ్చాడో ఎవరికీ తెలీదు. కొన్నేళ్ళుగా ఈ ఆలయం దగ్గరే తిరుగుతున్నాడు. ప్రమాదం లేని మనిషి!" అన్నాడు పూజారి.

ఆలయంలో కాసేపు కూర్చుని, స్వామి రూపంలోని విలక్షణతను గూర్చి తోటి వారితో చర్చిస్తూ వుండిపోయాను.

కొంతసేపటికి ఆలయపరిసరాలను తిలకించే నిమిత్తం లేచాను.

ఆ కొండ మీద చుట్టూ రాళ్ళూ, బండలూ, వున్నాయి.

వాటిని చూస్తూంటే- నాకు తెలీకుండానే నా హృదయం స్పందించింది. 'ఈ చల్లని రాళ్ళలో- ఏ గుండెలు దాగెనో!.....' అన్న పాట అప్రయత్నంగా తలపుకు రాగా- ఆ రాళ్ళ మీదుగా నడిచాను.

ప్రాణంలేని ఆ రాళ్ళు- సర్వధైన శిల్పి చేతులలో ప్రాణం పోసుకొని చరిత్ర ఖ్యాతిని పొందడమూ, ధన్యం కావడమూ... ఓహ్! ఆ వూహే అద్భుతంగా తోచింది నాకు.

భావుకతకు అర్థం ఎరుగని నాబోటి వారిని సయితం భావుకులుగా మార్చే ఆ పరిసరాలు, వాతావరణమూ నా మనసుకెంతో ఆహ్లాదకరంగా వున్నాయి.

ఒంటరిగా, పిచ్చిగా అలా నడుస్తూనే వున్నాను.

అదే సమయంలో -

గుట్టల వెనుక నించి హఠాత్తుగా ఎదురుపడ్డ ఆ వ్యక్తిని చూసి చిన్నగా వులిక్కిపడ్డాను.

ఒకరికొకరం ఎదురెదురుగా నిలుచున్నాం.

ఓ క్షణం నా వంక కుతూహలంగా చూసాడు అతను.

అంతలోనే, పక-పక నవ్వాడు- పిచ్చిగా!

నవ్వేసి, అక్కడి నుంచి వెళ్ళిపోబోయాడు.

అనాలోచితంగానే చటుక్కున అతని చేయి పట్టుకుని ఆపాను.

''ఆగు! ఎవరు నువ్వు? ఎందుకా నవ్వు?''

ఓసారి విచిత్రంగా నా వంక చూసి అన్నాడతను-'' తెలియడంలేదూ, నేను పిచ్చోణ్ణి!''

''ఎందుకు నవ్వుతున్నావ్?''

''పిచ్చోడు ఎందుకు నవ్వుతాడు? మంచోళ్ళ అజ్ఞానానికి!'' అనేసి, మళ్ళీ పక-పక నవ్వాడతను.

అతని ప్రవర్తన, మాట తీరు చూస్తుంటే అతను పిచ్చివాడిలా అనిపించలేదు నాకు.

అదే మాట నేనంటే కళ్ళింత వెడల్పు చేసి

ఆశ్చర్యంగా చూసాడు అతను జీవితంలో ఒం ప్రథమంగా ఓ వింత మాటను ఆలకించిన వాడిలా

అతని వంక పరీక్షగా చూసాను వయసు దెబ్బయ్యేకి అటో ఇటో వుండొచ్చును శరీరం నల్లని శిల్ప చాయలో మెరుస్తోంది గుబురుగా వున్న వెండిలాంటి శిరోజాలు గడ్డమూ మోకాళ్ల పైకి ఎగగట్టిన చాలీ చాలని దోవతి పైమీద కుడిచేతి మీదకు జారుతున్న వుత్తరీయము ఇతర ఆచ్ఛాదన లేని వొళ్ళూ

అతని కన్నులలో మాత్రం ఏదో వెలుగు ముఖంలో తెలియని తేజస్సూ లీలగా గోచరిస్తున్నాయి

నీ పేరేమిటో చెప్పు తాతా! అన్న నా గొంతులోని మార్దవం ఆశించిన ఫలితాన్ని ఇచ్చింది

రాఘవ అంటూంటే ఎందుకో అని గొంతు సన్నగా కంపించింది

చక్కటి పేరు! అనుకున్నాను

నీకెవరూ లేరా తాతా? ఇక్కడ ఇలా ఎచ్చొదన్న ముద్రతో ఎందుకు ఇదంతా? నా మదిలోని సందేహాలను బయటపెట్టాను

నా పలుకులలోని ఆత్మీయతకు కరిగిపోయి నట్టున్నాడు

ఇన్నేళ్ళుగా నిత్యమూ ఎందరో ఇక్కడికి వస్తున్నారు వెళుతున్నారు అంతా నన్ను పిచ్చోడని తరిమి కొట్టేవారే కాని మనిషిని మనిషిగా గుర్తించిన బాబువి నువ్వొక్కడివే కనిపించావు!

అతని పలుకులకు విస్తుపోయాను నేను ఎంత తెలివిగా మాట్లాడుతున్నాడు అతను! అతన్ని పిచ్చోడు అన్న బ్రాండ్‌తో ఆటలు పట్టిస్తున్న వాళ్లే నిజమయిన పిచ్చోళ్ళు అనిపించింది

నేనుఓ గుట్టపైన కూర్చుని అతన్నీ కూర్చోమన్నాను సంశయిస్తూనే నా ఎదుట చతికిలబడ్డాడు అతను

తాతా! ఇందాక పూజారి స్థల పురాణాన్ని వివరిస్తుంటే నువ్వు నవ్విన నవ్వు పిచ్చి నవ్వులా అనిపించలేదు నాకు ఎందుకలా నవ్వావ్? అంతవరకూ నా అంతరాళాలలో మెదులుతున్న సంశయం వెలికి వురికింది

రాఘవ వదనం గంభీరంగా అయిపోయింది

పుక్కిటి పురాణాలతో ప్రజల్ని మోసగిస్తూ సొమ్ము చేసుకునే వారి అజ్ఞానాన్ని నిరసనగా మూఢ భక్తితో పూజార్లు చెప్పిందంతా వేదమనుకొనే భక్తుల అమాయకతకు జాలిగా ఆ కథ విన్నప్పుడల్లా నాకు నవ్వు వస్తూనే వుంటుంది బాబూ! అన్నాడు అతను

అతని పలుకులలోని భావం నాకు అంతు పట్టలేదు అదే నేనంటే మళ్ళీ ఇలా అన్నాడతను

వాళ్ళు చెబుతున్నదంతా పచ్చి అబద్ధం బాబూ! ఆ హనుమంతుడి శిల్పంలో అవకతవకలు మనిషి చేసినవి అందుకే ఆ కట్టుకథలు వింటూంటే వెత కలుగుతుంది నాకు

అంటే ?

గంధర్వకన్యా లేదు గొంగూర కాడా లేదు అదంతా వారి అమూతకల్పన బాబూ! తాగిన మైకంలో వొళ్ళు తెలీకుండా వులి తిప్పిన ఆ నికృష్టుడి పాప కృత్యమే ఆ శిల్పం!

నిశ్చేష్టుడనయ్యాను నేను

అది నీకలా తెలుసు తాతా?

ఆ పాపి వీడే బాబూ అన్న రాఘవ పలుకులకు ఓ క్షణం నోటంట మాట రాలేదు నాకు

నా పరిస్థితిని గమనించి నమ్మలేకున్నావు కదూ బాబూ? అసలు జరిగిందేమిటో చెబుతాను విను అన్నాడతను చెప్పుకుంటే ఎదలో గూడు కట్టుకున్న వ్యథ కొంత వరకైనా తగ్గుతుందేమో! గుండెలు తేలిక పడతాయేమో!

అతని గొంతు గద్గదమయింది కన్నులు చెమ్మగిల్లాయి

గొంతు సవరించుకుని ఇలా చెప్పుకు పోయాడు మళ్ళీ ఇది యాభయ్యేళ్ల క్రితపు మాట బాబూ! అప్పుడు నేను పాతికేళ్ళ వాణ్ణి అప్పట్లో ఈ కోన స్వరూపమే వేరు ఎన్నో చెట్లు మరుగా వుండేది ఇప్పటి కంటే శిల్పకారుల వంశం మాది కుల వృత్తిని చేపట్టిన నేను శిలలను ఏరుకొచ్చి శిల్పాలు చెక్కేవాణ్ని

మనోనేత్రం ముందు గతించిన జీవితం తాలూకు శిల్పాలు చరిత్రలో కలిసిపోయిన నగ్నసత్యాలు సజీవంగా ప్రత్యక్షమై నటనం చేసాయి కాబోలు నెమ్మదిగా కన్నులు మూసుకున్నాడు రాఘవ తన మనసును నా ముందుపరచాడు

★ ★ ★

రాఘవ చేతిలో ఉలి మెరుపులా కదులుతోంది ఎక్కడో అనాదిగా పడియున్న ఓ కఠిన శిల ఓ అప్సరసగా రూపు దిద్దుకుంటోంది అతని హస్తాలలో రాతిని నాతిగా మలుస్తున్నాడు అతను

పాతికేళ్ల రాఘవ దృఢకాయంతో శిలా వర్ణంలో నిగ నిగలాడే శరీరంలో నుదుటి మీదకు పడుతున్న ఉంగరాల జుత్తుతో కన్నె పిల్లల గుండెలలో వలపు రేపే రూపంతో వుంటాడు

శిల ముందు కూర్చుంటే తానూ ఓ శిలయై ఏకాగ్రతతో దీక్షతో పనిచేసే రాఘవకు అద్భుత శిల్పిగా పేరుంది తన శిల్పకళా చాతుర్యానికి ఎందరో పెద్దలు మేధావుల చేత ప్రశంసలను పలుమార్లు అందుకున్నాడు అతను చిన్న వయసులోనే

రాఘవను అన్నవారు లేరు ఆ శిల్పాలే లోకంగా తన ఒంటరితనాన్ని కళారాధనలో కరగించి వేస్తూ ఉంటాడు

శిల్పాలు చెక్కడం ఒక తపస్సు అతనికి!


శిలలను శిల్పాలుగ మార్చడం ఓ తపన అతనికి!!

ఆనాడు సూర్యోదయం నుంచీ శిల ముందు నుంచి కదలకుండా శిల్ప సుందరికి రూపకల్పన చేస్తున్నాడు రాఘవ ఆకలిదప్పులు సైతం మరచి అతను ప్రాణం పోస్తున్న ఆ శిల రూపు దిద్దుకొనేకొద్దీ అతని హృదయం ఎంతో సంతోషంతో వుప్పొంగిపోతోంది మధ్య మధ్య ఆగి పలు కోణాల నుంచి పరిశీలిస్తూ తన మదిలోని రూపం స్పష్టమవుతున్నట్టు అనిపించడంతో సంతృప్తితో అతని కన్నులు మెరుస్తున్నాయి

పనిలో పూర్తిగా నిమగ్నుడై వున్న రాఘవ మెత్తని అడుగుల సవ్వడిగాని వినసొంపైన అందెల రవళులు గాని కంకణాల కింకిణీ రవాలుగానీ చెవులలో వేసుకోనే లేదు

వెనుకనించి ఎవరివో సుకుమార హస్తాలు తన కనుదోయి మూయడంతో వులిక్కిపడి వులిని ఆపాడు అతను

## షాట్‌గన్ డంబాలు



షాట్‌గన్ (శత్రుఘ్నసిన్హా) బొంగురు గొంతుతో మాట్లాడుతాడనే విషయం అందరికీ తెలిసిందే ఇంతవరకు హిట్ అయిన చిత్రమంటూ ఏదీ లేకపోయినప్పటికీ తాను పూర్తి స్థాయి (దాని అర్థం ఏదైనా) నటుడనని డంబాలు పలుకుతుంటాడట ఎన్ని డంబాలు పలికితే మాత్రమేం సినిమాలు హిట్ కాకపోయిన తర్వాత! ఈయన కంచు కంఠం ఆకారానికి తగిన పాత్ర దొరికిందట అంతర్ జలయాత్ర అనే కళాత్మక చిత్రంలో గౌతమ్‌ఘోష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడట వ్యాపార దృక్పథంతో తీసే- చిత్రాలకు కళాత్మక చిత్రాలకు ఎట్టి తేడా లేదనుకునే షాట్‌గన్‌కు వాటి మధ్య గల తేడాను ఎవరైనా వివరించగలిగితేనన్నా డంబాలు పలకటం మానుకుంటాడేమో అంటున్నారు!

పూర్ణా! అన్నాడు అప్రయత్నంగా

వూఁ అంటూ చేతులు తొలగించి అతని ఎదుటికి వచ్చి నిలుచుంది ఆ పూబోడి పూర్ణిమ

అబ్బ! సాయం సంధ్య అయినా ఇంకా శిల్పాలేనా? పద అలా చల్లగాలిలో తిరిగివద్దాం అంటూ బుంగ మూతి పెట్టిన ఆ ఎల్లా దృష్టి రాఘవ చేతిలో వూపిరి పోసుకుంటూన్న శిల్ప సుందరి మీద పడడంతోనే కెవ్వు మంది ఆనందంతో

రాఘవా! రాఘవా! ఇది ఇది ?! అంటూ ఆనందంతో తబ్బిబ్బులయింది

అతని వదనంలోని చిరునవ్వును కన్నులలోని చిలిపిదనాన్నీ చూసి చిన్న పిల్లలా కేరింతాలు కొడుతూ గెంతులు వేసింది

పూర్ణిమ వంక రెప్ప వేయకుండా చూసాడు రాఘవ ఇరవయ్యేళ్ల పూర్ణిమ పసిడి చాయలో పరువాల నిండుదనంలో పుత్తడి బొమ్మలా వుంటుంది నింగి నుంచి నేలకు జారిన వెన్నెల కిరణంలా శివుని సిగ నుంచి దిగివచ్చిన శశిరేఖలా అందాలు వొలుకుతూ వుంటుంది ఆమె ధరించిన ఎర్రంచు చిలకాకుపచ్చ పరికిణీ మీద అదే రంగు రవికె ఎరుపు రంగువోణీ ఆమె సౌందర్యానికి మెరుగులు దిద్దుకున్నాయి

అతని చూపులకు సిగ్గు ముంచుకు వచ్చింది పూర్ణిమకు చటుక్కున ముఖం చేతులలో కప్పుకుంది

ఓ క్షణం తరువాత తలెత్తి చూసి ఇంకా ఇక్కడే నిలుచున్నావేం? వెళ్ళి కోనేటిలో కడుక్కుని రా అంటూ చేతులతో అతన్ని త్రోసింది మృదువుగా

రాఘవ చిరునవ్వుతో ఉలి సుత్తి ప్రక్కను పెట్టి సమీపంలోని కోనేటిలో ముఖము కాళ్ళూ చేతులూ కడుక్కుని వచ్చాడు

ఆరుబయట ఓ బండ మీద ఆసీనులయ్యారు ఇద్దరూ

ఒకరి కన్నులలోకి ఒకరు ప్రేమతో అనురాగంతో చూస్తూ వుండిపోయారు

ఆ వూళ్లోని రామాలయం పూజారి కూతురు పూర్ణిమ

రాఘవలోని శిల్ప కళకు ముగ్ధురాలయి అతని ప్రేమలో పడిందామె రాఘవ కూడా ఆ ఎల్లా అగ్రకుల సంజాత అని గాని తనకు అందని కుసుమం అనిగాని ఆలోచించకుండా తన హృదయాన్ని ఆమె వద్ద పారేసుకున్నాడు

కొన్ని నెలలుగా అలా అనునిత్యమూ ఆ శిలా సమూహాల నడుమ ఆ ప్రేమ జంట కలుసుకుంటూనే వుంది ఒకరి ముందు ఒకరు తమ హృదయాలను పరచుకుంటూనే వున్నారు

అతను శిల్పాలు చెక్కుతూంటే శిలలకు జీవం పోస్తూంటే గంటలు తరబడి అక్కడే కూర్చుని కుతూహలంతో చూస్తూ వుంటుంది ఆమె అలసిపోయిన అతని తలను వొడిలో వుంచుకొని ప్రేమానురాగాలతో నిమురుతూ వుంటుంది ఆకలి ఎరుగని అతనికి అన్నం తెచ్చి తినిపిస్తుంది ఆమె వక్షంలో తల దాచుకుని అలుపంతా మరచిపోతాడు అతను

రామాలయం నుంచి గుడి గంటలు వినిపించడంతో త్రుళ్ళిపడి ఇహలోకానికి వచ్చారు పూర్ణిమ రాఘవలు

కిల కిల నవ్వేసింది పూర్ణిమ రాఘవ కూడా నవ్వాడు

తనతో తెచ్చిన పొట్లం విప్పి అతని ముందు వుంచిందామె రోజూ ఏదో ఒక తినుబండారం తెచ్చి అతనికి పెట్టనిదే ఆగదు ఆమె మనసు ఒకరికొకరు తినిపించుకుంటూ ఇద్దరూ కలిసి దానిని ఖాళీ చేసారు కోనేటిలో నీళ్ళు త్రాగి వచ్చారు

## సోనమ్ వేళాకోళం



పరిశ్రమలోకి కొత్తగా వస్తున్న కుర్రకారుకు యింకా ఎల్లా చేష్టలు పోవటం లేదట వేళాకోళానికి కూడా కొన్ని హద్దులుంటాయిగా! అదిగో అటువంటి వారిలో సోనమ్ ఒకరట (సారీ సోనమ్ పెద్ద దేం కాదు) పహలాజ్ నిహ లానీ అసిస్టెంటు డైరెక్టర్‌ను ఒక ఆట ఆడిస్తుందట సోనమ్ అతనిపై నీళ్ళు చల్లటం బ్రష్ కొట్టటం వంటి చిలిపి పనులు చేస్తుంటుందట

అది సరదాగా చేసినప్పటికీ ఒక్కొక్కప్పుడు తమ సున్నితమైన మనస్సును గాయపరచేందుకు అది దారి తీయవచ్చునంటున్నారు ముదిరిన వాళ్ళు మరి పాపం సోనమ్‌కు మైండ్ మెచ్యూర్ కాలేదు కదా అని సరిపెట్టుకుంటున్నారట!

రాఘవా! రేపు రాఖీ పూర్ణిమ నా పుట్టిన రోజన్న విషయం నువ్వెరిగిందేగా! రేపు సాయంత్రం రామాలయానికి రా ఇద్దరమూ ఆ సీతారాముల ఆశీస్సులను పొందుదాం అన్నట్టు మా నాన్న రాక ముందే నువ్వు అక్కడ వుండాలి సుమా! అంది పూర్ణిమ అతని హృదయంపైన వాలుతూ

అలాగే పూర్ణా! నీ పుట్టిన రోజు కానుకగా తయారవుతున్న నీ సుందర శిల్పం కూడా రేపటికి పూర్తి అవుతుంది అన్నాడు రాఘవ ఆమె చెక్కిళ్లను ప్రేమతో నిమురుతూ

నిత్యం నీ కన్నుల ముందు మసిలినే మసలుతూంటే శ్రమించి ఇప్పుడా శిల్పం చెక్కక పోతేనేం చెప్పు? అందామె అయినా చెక్కుతూన్న హనుమంతుని శిల్పాన్ని మధ్యలో వదిలెయ్యడం అపచారం కదూ?

నవ్వాడు రాఘవ దేవి తరువాతనే దేవుడన్న సంగతి హనుమంతుడు మాత్రం ఎరగడంటావా! రేపు నీ శిల్పం పూర్తి కాగానే మళ్ళీ ఆ పని పట్టుకోనూ? అయినా మూడొంతుల పని అయిపోయిందిగా మిగిలింది పూర్తి చేయడం ఎంతసేపు? అన్నాడు ఆత్మ విశ్వాసం గొంతులో వుట్టిపడుతూంటే నిలువెత్తు హనుమంతుడి రూపాన్ని శిలలో మలుస్తున్నాడు అతను రాబోయే నవమికి రామాలయం వద్ద ప్రతిష్ఠాపనకని

వెన్నెలలో తడిసి ముద్దయ్యేంత వరకు అక్కడే గడిపిన ఆ ప్రేమైక జంట రాత్రి పయసు పోసుకుంటూంటే కదలలేక కదిలింది గూళ్లకు చేరేందుకని

★ ★ ★

ఆ రోజు రాఖీ పూర్ణిమ

పుడమి పుచ్చ పువ్వులా మెరిసిపోతోంది

హృదయాలు ప్రేమసాగరంలో మునకలు వేస్తూంటే రామాలయంలో సీతారాముల ముందు జంటగా మ్రొకరిల్లారు పూర్ణిమా రాఘవలు ఆ ఆదర్శ దంపతుల ఆశీర్వాదాలను కోరి ప్రణమిల్లారు

అదే సమయంలో

ఆలయం దద్దరిల్లేలా పూజారి అరిచిన అరుపుకు త్రుళ్ళిపడింది ఆ జంట

అంతే!

ఆ తరువాతి సంగతులు చెప్పనవసరం లేదు

మనసుల కంటే కులాలకే ప్రాముఖ్యతనిచ్చే బూజు పట్టిన పాత బావాల పెద్దల తీర్పు ఎలా వుంటుందో జగద్విదితమే!

పూర్ణిమను కొట్టాడు పూజారి ఆమె కన్నతండ్రి

రాఘవను నానా దుర్భాషలాడి ఆలయం నుంచి బయటకు గెంటించాడు

రాఘవ మలచిన పూర్ణిమ ప్రతిమను నిర్దాక్షిణ్యంగా ముక్కలు చేశాడు అందులో వున్నది శిల కాదు రాఘవ హృదయం ప్రాణం అన్న

విషయాన్ని కోపోన్మత్తుడైన పూజారి వూహకు అందలేదు కన్నకూతురినే అవమానిస్తున్నాడన్న తలంపే లేదు ఆ ఎచ్చి కోపంలో

పూర్ణిమకు జరిగిన పరాబవానికి క్రుంగిపోయాడు రాఘవ రాఘవకు జర్గిన అవమానానికి క్రుశించిపోయింది పూర్ణిమ

పూర్ణిమ రాఘవలను తీవ్రంగా హెచ్చరించాడు పూజారి కూతుర్ని గుమ్మం దాటకుండా కట్టుదిట్టం చేసాడు

రాఘవను గ్రామంలో పంచాయితీకి ఈడ్చాడు

పంచాయితీలో తప్పు రాఘవదని తేల్చబడింది అపరాద శుల్కం విధించబడింది పూర్ణిమ వంక కన్నెత్తి చూసే అర్హత కూడా రాఘవకు లేదని తీర్మానించబడింది!

ఆ రోజు జీవితంలో మొదటిసారిగా సారాయి త్రాగాడు రాఘవ పంచాయితీ తీర్పును నిరసిస్తూ తప్ప త్రాగాడు ఆ పెద్దల మీద కక్ష తీర్చుకునేందుకన్నట్టు ఆపు లేకుండా త్రాగాడు తన బాదను మరిచిపోయేందుకు తనను తాను మరిచిపోయేందుకు పీకల దాకా త్రాగాడు

మనసంతా బాదతో పచ్చిపుండులా వుంది రాఘవకు తనకూ పూర్ణిమకూ జరిగిన అన్యాయానికి ఆ లోకం మీదే కక్షగా కసిగా వుంది త్రాగుడు ప్రబావం తలకు ఎక్కడంతో ఎవరినో ఏదో చేసెయ్యాలన్నంత వుక్రోషం

తమ ప్రేమను అర్ధం చేసుకోలేని ఆ సమాజాన్ని తమకు అడ్డు వచ్చిన కుల రాక్షసినీ ఖడ్గాలతో చీల్చాలనీ బల్లాలతో పొడవాలనీ గొడ్డళ్లతో నరకాలనీ కసీ ద్వేషం నాల్కలు చాచుకుని చెలరేగాయి అతనిలో

అస్తవ్యస్తమైన ఆ ఆలోచనలను తాను చేస్తూన్న శిలలో హనుమంతు శిల్పంలో గుప్పించాడు రాఘవ తనకు తెలియకుండానే

ఫలితంగా రెండు చేతులకు ఎదులు చతుర్భుజాలతో ఒక్కో చేతిలోనూ ఒక్కో ఆయుధంతో అవీ అపసవ్యతతో మలచబడ్డాడు హనుమంతుడు!!

త్రాగుడు మైకంలో తాను ఏం చేస్తున్నాడో తనకే తెలియకుండా ఓ విలక్షణ సమన్వితుడైన హనుమంతుని బారీ శిల్పాన్ని అవలక్షణంగా తయారు చేసాడు రాఘవ!

రాఖీ పూర్ణిమ వెళ్లిన మూడవ రోజున కోనేటిలో వురికి తనువు చాలించింది రాఘవతో వియోగాన్ని బరించలేని పూర్ణిమ పెద్దల మూర్ఖత్వానికి కుల తత్వానికీ బలయిపోయింది ఆమె

పూర్ణిమ మరణంతో గుండెలు పగిలాయి రాఘవకు

దానికి తోడు తన ఇష్ట దైవమైన హనుమంతుడికి తాను చేసిన అపచారం గ్రహించేసరికి మతి చలించినట్లయింది అతనికి

తాను చేసిన ఆ పాప కృత్యమే తన ప్రేయసి ఆత్మహత్య రూపంలో కాటు వేసిందనిపించింది

అంతే!

జీవితంలో ఇక ఎన్నడూ ఉలి సుత్తిలను ముట్టకూడదనుకున్నాడు వాటిని దూరంగా విసిరికొట్టాడు!

తన మీద తనకే అసహ్యము ఆగ్రహమూ ముంచుకు వచ్చాయి ఆవేశంలో ప్రాయశ్చితంగా ఏ చేతితోనైతే హనుమంతుని రూపాన్ని అవకతవకలతో అస్తవ్యస్తంగా మలిచాడో ఆ చేతిని కుడి చేతిని మణికట్టు వరకూ నరికేసుకున్నాడు!!

పూర్ణిమలేని వూళ్లో వుండలేక దేశాలు పట్టిపోయాడు రాఘవ

★ ★ ★

చెప్పడం ఆపి వెక్కి వెక్కి ఏడుస్తూన్న అతని దుఃఖాన్ని ఎలా తీర్చాలో తెలియలేదు నాకు

ఆ వృత్తాంతం నా గుండెలను బరువెక్కించింది

ఆ హనుమంతుని శిలా రూపం వెనుక ఎచ్చోడిలా వున్న ఆ వృద్ధుడి జీవితంలో అంతటి విషాద గాధ దాగి వుంటుందని వూహించలేదేమో నా నోటమ్మట మాట రాలేదు మనసంతా చేదు తిన్నట్టు అయిపోయింది

ఓ క్షణానికి తేరుకుని రాఘవ భుజం మీద చేయి వేసాను అనునయంగా

అది అతని కుడి భుజం అంతవరకూ కుడి చేతిని కప్పి వున్న వుత్తరీయం నేలకు జారిపోయింది

మణికట్టు నుంచి మొండిగా వున్న చేయి కంట పడడంతో నా గుండె గతుక్కుమంది

వుత్తరీయాన్ని తీసి మళ్లీ ఆ చేతి మీద కప్పేసాను నాకు తెలీకుండానే నా కళ్లు చెమర్చాయి మనసు ఆర్ద్రమయింది

ఎన్నేళ్లగానో గుండెలలో గూడు కట్టుకుని కాపురమున్న విషాదమంతా ఒక్కసారిగా కట్టలు త్రెంచుకోగా తట్టుకోలేక ఇంకా దుఃఖిస్తూనే వున్నాడు అతను

కొన్ని నిముషాలకు ఎలాగో సంబాళించుకున్నాడు

బాబూ! సుమారు పదేళ్లుగా దేశమంతా పిచ్చి ఎచ్చిగా అగమ్యంగా ఎక్కడెక్కడో తిరిగాను తిరిగి తిరిగి విసుగెత్తిపోయాను ఎక్కడ వున్నా పూర్ణిమను మరచిపోవడం సాధ్యంకాలేదు చివరకు నా పూర్ణిమ మసలిన పరిసరాలను చూసుకుంటూ అక్కడే తిరుగాడే ఆమె ఆత్మతో మనసుతోటే మాట్లాడుతూ శేష జీవితాన్ని గడిపివేయాలన్న ఇచ్ఛతో ఇక్కడికే తిరిగొచ్చాను చెప్పుకుపోయాడు రాఘవ అతని కళ్లమ్మట నీరు ధారాపాతంగా కారిపోతోంది

ఊరుకో తాతా! అంటూ వూరడించబోయాడు

ఫరవాలేదు బాబూ! నన్ను చెప్పనియ్యి ఇన్నాళ్లుగా మూసుకున్న నా మనో ద్వారాలు ఈనాడు యాదృచ్ఛికంగా తెరుచుకున్నాయి ఈ రాతి గుండెలోని బాధంతా బయటపెట్టనియ్యి నా భారాన్ని వదిలించుకోనియ్యి అన్నాడు అతను

బాబూ! నేను ఈ కోనకు తిరిగొచ్చేసరికి వూరి స్వరూపమే మారిపోయింది ఏ హనుమంతుని

## భళారే చిత్రం

# వికలాంగులయిన పిల్లలకారు



చిన్నపుడే పోలియో వాత పడిన పిల్లల కోసం బ్రిటన్‌కు చెందిన స్కూల్ టీచర్ శ్రీమతి హెర్బర్ట్ ఒక కారు తయారు చేసింది పూర్తిగా ఫైబర్ గ్లాస్ తో తయారయిన ఈ కారును చేతుల్తో తెడ్లు వేస్తూ నడపవచ్చు నడిపేటపుడు నడుము కాళ్ళు దెబ్బ తినకుండా సేఫ్టీ ప్రికాషన్స్‌ను కూడా అనుసరిస్తూ ఈ ఫైబర్ కారును తయారు చేశాను అంటోంది శ్రీమతి హెర్బర్ట్ (పి వి యల్)

పాఠకులకో సవాల్!

23

# టిట్ ఫర్ టాట్

## మగాడన్నాకా మగాడు చేసే పన్లు చేస్తాడు వద్దంటే ఎట్లా?

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ రిపార్టీ గుచ్చుకోవాలేగాని బాదించకూడదు రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్ట వచ్చినట్లుండరాదు కార్డు మీద మాత్రం రాయాలి ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి మీ పూర్తి చిరునామా ముఖ్యం ప్రచురించిన రెంటికి రు 25 రు 15 చొప్పున బహుమతి వుంటుంది!– ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం

**14-6-'89 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!** –సం

చాలా మంది వెంటనే రిపార్టీల వర్షం కురిపించారు కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము తతిమ్మా వారి వాగ్బాణాలు స్థలాబావం చేత వేయలేకపోయాం లాటరీ తీస కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహ పడక మళ్లీ ప్రయత్నించండి! సం

**రేటెంతో తెల్సుకోకుండా యింటర్వ్యూ తీసేసుకోడమేనా?**

★ రు 25 బహుమతి పొందిన రిపార్టీ

"మనకులం వాడే సార్! పైగా మనకి ఆడపిల్లలు కూడా వున్నారటకదా!

–నమ్మి కె నాగేశ్వరరావు(పెనుగొండ)

★ రు 15 బహుమతి పొందిన రిపార్టీ

'ఇప్పుడు మనకు రేటు కంటే ఓటేముఖ్యం సార్!

–ఎస్ వి జె మోహన్‌రావు(తామరకొల్లు)

### మరికొన్ని వాగ్బాణాలు

ఇదేమన్నా ఎం ఎల్ ఎ సీటనుకున్నావా! ఎల్ కే జీ లో సీటుకోసం బాబూ నే వస్త!

–టి రాంప్రసాద్(ప్రొద్దుటూరు)

నేను మీ కాబోయే అల్లుణ్ణి మరిచిపోయారా?

–యు జగన్నాదరావు(అయినాపురం)

ముందు ప్రీ వ్యూ తర్వాత రేటు మాట

–రాజా చెన్న (కొత్తగూడెం)

### లక్కీ పేర్లు

బి శ్యామసుందర్ (కడప) జి శ్రీదర్ (వెల్లుల్ల) ఎ హెచ్ విజయకుమార్ (సికింద్రాబాద్) కె సన్నీ (అనకాపల్లి) మహర్షి (కొత్తగూడెం) టి వి ఆర్ కె ఎం గుప్తా (పెనుగొండ) కె శ్రీనివాసులు (ఊటుకూరు) జి విజయలక్ష్మి (హిల్‌కాలనీ) జి సింహాచలం (రాజమండ్రి) ఎ హెచ్ వెంకటేష్ (బేగంపేట) కుమార్ (వరంగల్)

## మూగ శిల్పాలు

ప్రతిమనైతే పాడు చేశానో అదే ప్రతిమ ఆలయంలో ప్రతిష్ఠాపించబడింది పూజలు అందుకుంటోంది ఓ పాప నిశ్శబ్దం నిర్లక్ష్యపు చర్య కారణంగా ఏర్పడిన ఆకృతికి ఏవో పురాణ గాదలు చెప్పి ఆ బొమ్మలకు లేని గొప్పలను ఆపాదించి సొమ్ము చేసుకుంటున్నారు కొందరు అటు దేవుణ్ణి ఇటు భక్తుల్నీ కూడా స్వార్థంతో వంచన చేస్తున్నారు అది చూసి మొదట తెల్లబోయాను తరువాత న మనసు కుత కుతలాడింది సత్యాన్ని చాటబోయాను ఫలితం లోకం నన్ను పిచ్చి వాడంది దూరంగా తరిమికొట్టింది నా మీద రాళ్లు రువ్వింది

ఏకబిగిన చెబుతున్నాడేమో ఆయాసంతో ఆగాడు రాఘవ

ఎంత దగా! ఎంతటి దారుణం!? అనిపించింది నాకు

అసత్య ప్రచారాన్ని నమ్ముతూ నిజం చెప్పబోయిన నన్ను పిచ్చివాడన్న ప్రజల అమాయకత్వానికి జాలి వేస్తుంది నాకు వారి పిచ్చితనానికి నవ్వు వచ్చింది అప్పటినుంచీ వూరికి దూరంగా మనుషులకు అందకుండా నా పూర్ణ నేనూ కలిసి తిరిగిన ప్రదేశమంతా తిరుగాడుతూ ఆ మధుర స్మృతులను నెమరువేసుకుంటూ ఇలా గడిపివేస్తున్నాను బాబూ! మళ్లీ చెప్పుకు పోయాడు అతను

ఇది మాయాలోకం తాతా! దేవుడితోటే వ్యాపారం చేసే దౌర్భాగ్యపు తరం మాది! నీ తరం వేరు ఆ నైతిక విలువలు వేరు అన్నాను నేను అంతకంటే ఏమనాలో తోచక

కాని నేను శిల్పిని బాబూ శిలను కాను! అందుకే ఎదలో ఈ రొద! గుండెల్లో మంట! గుండెలు బాదుకుంటూ అన్నాడు రాఘవ నోరులేని ఈ మూగ శిల్పాలనీ నోరున్న ఆ మూగ భక్తుల్నీ నా కన్నుల ముందే మోసం చేస్తూంటే నా మనసంతా ఆవేదనతో ఆవిరయిపోతూంటుంది బాబూ! అనుక్షణమూ ఆ భగవంతుడికి నేను చేసిన అపచారం గుర్తుకొచ్చి తీవ్రమైన మనస్తాపం కలుగుతుంటుంది

విచారించకు తాతా! మనిషన్నాక తప్పులు చేయడం సహజం అయితే చేసిన తప్పును తెలుసుకుని పశ్చాత్తాపపడే వాడే పునీతుడు! అంటూ అతని భుజం తట్టాను అనునయంగా

చటుక్కున లేచి నిలుచున్నాడు రాఘవ

ఇంతసేపూ నా విషాద గాదతో నిన్ను బాధ పెట్టినట్టున్నాను వస్తాను బాబూ! అంటూ నేను మారు మాటాడేందుకైనా అవకాశం ఇవ్వకుండా ఆ గుట్టల మధ్య అదృశ్యమయ్యాడు

నాకు తెలీకుండానే గాఢ నిశ్వాసం ఒకటి వెలువడి ఆ శిలలో లీనమయిపోయింది ●